### యౌవ్వనులకు మరియు పెద్దలకు

# మిషను పొలపు వార్తలు

### దక్షిణ ఆసియా-పసిఫిక్ డివిజను



### నాల్గవ త్రిమాసము

### అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025

అనువాదం :

**డాఫోడిల్ & ఎమరాల్డ్**



6వ నివేదిక నవంబరు 08, 2025

# దేవుని ఆన్‌లైన్ పిలుపు

**శామ్యూల్–చిలీ**

శామ్యూల్, తానొక ఎలక్ట్రికల్ ఇంజనీర్ కావాలని కోరుకున్నాడు. అయితే యూనివర్సిటీలో మొదటి సెమిస్టర్ సబ్జెక్ట్‌లు ఆల్జీబ్రా, కాలిక్యులస్, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీలలో ఉత్తీర్ణుడు కాలేకపోయాడు. చిలీ యూనివర్సిటీ తరగతులలో తాను ఎందుకు విఫలమవుచున్నాడో శామ్యూల్‌కు అర్థం కాలేదు. హైస్కూల్‌లో ఉన్నప్పుడు అతడు బాగా చదివేవాడు. అతడు ఎలక్రిక్టల్ ఇంజనీరు కావాలంటే మొదటి సెమిస్టరు సబ్జెక్టులలో ఉత్తీర్ణుడు కావలసియున్నది.

రెండవ సెమిస్టర్‌లో కూడా అతని పరిస్థితి మెరుగుపడలేదు. ఫైనల్ పరీక్షలకు సిద్ధపడుచున్నప్పుడు, అతనికి ఒక అసాధారణమైన మెసేజ్ (సందేశం) వచ్చింది.

తన బంధువు ఒకరు, పాస్టర్లను అభినందించే నెలలో, పాస్టర్లకు సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలియజేయు పోస్ట్ క్రింద "శామ్యూల్, నీవు థియాలజీ (వేదాంత శాస్త్రం) చదువు' అని వ్రాశాడు.

'ఈ మెసేజ్ తాను ఊహించని విధంగా ఉన్నదని శామ్యూల్ భావించాడు. ఆ పోస్టు పెట్టిన బంధువు, శామ్యూల్‌ని పలకరించలేదు. లేక ఎలా ఉన్నావని అతనిని అడుగలేదు. తన బంధువు సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌కు 'హలో, ఎలా ఉన్నావు" అని శామ్యూల్ బదులు వ్రాశాడు.

అప్పుడు ఆ బంధువు 'నేను బాగున్నాను. నువ్వు థియాలజీ చదువు" అని తిరిగి బదులు వ్రాశాడు.

శామ్యూల్ పాస్టర్ కావాలని ఎవరో సూచించడం ఇది మొదటిసారి కాదు. అంతకుముందు మరికొందరు కూడా సూచించారు. అలా సూచించిన వారికి "చర్చి సభ్యులను దర్శించడానికి, వారికి బోధించడానికి మరియు చర్చి పని చేయుట కొరకు థియాలజీ చదువనవసరం లేదు" అని శామ్యూల్ సమాధానం చెప్పేవాడు.

ఇప్పుడు తన బంధువు సోషల్ మీడియాలో థియాలజీ చదువమని సలహా ఇచ్చినందుకు, శామ్యూల "నన్ను ప్రభువు తన పరిచర్యకొరకు పిలిచినట్లయితే, నేను సిద్ధంగా ఉన్నాను" అని బదులు వ్రాశాడు. అప్పుడు బంధువు "ప్రార్థించు" అని జవాబిచ్చాడు.

శామ్యూల్ ప్రార్థన చేయుటకు అంగీకరించాడు మరియు అతడు ప్రార్థించాడు. అతడు తన రెండవ సెమిస్టర్ ఫైనల్ పరీక్షలకు వెళుతుండగా, ఆకాశం వైపు చూస్తూ, "ప్రభువా, అది మీరేనా? నిజంగా మీరు నన్ను పిలుస్తున్నారా? మీరే గనుక నన్ను పిలుచుచున్నట్లయితే, మీ పిలుపును తిరస్కరించడం నాకు ఇష్టంలేదు. దీనిని మీరు దృఢపర్చాలని నేను

కోరుకుంటున్నాను. ఒక ప్రణాళిక పనిచేయలేదు కనుక మరొక ప్రణాళికను చేయాలనే తలంపు నా మదిలో నుండి తొలగించండి. మీ చిత్తమును బట్టి నన్ను నడిపించండి” అని ప్రార్థించండి.

శామ్యూల్ తాను చదువుచున్న ఇంజనీరింగ్ కోర్సును మార్చుకొని థియాలజీ కోర్సు చదవడమంటే, ప్రతీది వదులుకోవడమే. పైగా తన ఇంటికి చాలా దూరంగా ఉన్న చిలీ యూనివర్సిటీకి వెళ్ళడమంటే, తన తల్లిదండ్రులను నిరాశపరచే అవకాశం ఉన్నది.

అప్పుడు శామ్యూల్, అబ్రహామును దేవుడు పిలిచినప్పుడు, తాను ఎక్కడికి వెళు ్ళచున్నాడో తెలియకుండానే దేవునిని అబ్రహాము అనుసరించెనని గుర్తు చేసుకున్నాడు. అలాగే యేసుక్రీస్తు శిష్యులు యేసుప్రభువును ఎలా అనుసరించారో శామ్యూల్‌కి గుర్తుంది. అలాగే యేసుక్రీస్తును తిరస్కరించిన వ్యక్తులను కూడా గుర్తు చేసుకున్నాడు.

యేసుప్రభువు పిలుపును పొందిన వ్యక్తులు, మొదటి తల్లిదండ్రులకు వీడ్కోలు చెప్పాలనీ లేక వారసత్వాన్ని పొందాలని చెప్పిన వ్యక్తులను గురించి శామ్యూల్ ఆలోచించాడు. యేసుక్రీస్తును తిరస్కరించిన వారిలా ఉండటానికి అతడు ఇష్టపడలేదు. శామ్యూల్ దేవునిని ప్రార్థిస్తూనే ఉన్నాడు. మూడు వారాల తరువాత అతని ప్రార్థనలో పురోగతి కన్పించింది. తాను బాప్తిస్మం తీసుకునే సమయంలో ఆ సందర్భంగా చదవడానికి కొన్ని బైబిలు వచనాలను తాను ఎంపిక చేసుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నాడు. ఆ వాక్యాలను ఏదో అలవాటు చొప్పున ఎంచుకొనలేదు. ఆ సమయంలో శామ్యూల్ మత్తయి సువార్త చదువుతున్నాడు. మరియు మత్తయి 28:19,20 వచనాలను ఎంపిక చేసుకున్నాడు.

అక్కడ యేసుక్రీస్తు ఇలా అన్నాడు. “కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను. ఈ బైబిలు వాక్య భాగమును గురించి ఆలోచిస్తూ, దేవుడు తనను పాస్టరుగా ఉండాలని కోరుకుంటున్నాడనే ఆలోచనకు ఇది సరిపోతుందని శామ్యూల్ గ్రహించాడు.

శామ్యూల్, తన తల్లిదండ్రులు తనకు శామ్యూల్ అని పేరు పెట్టడానికి గల కారణమును కూడా జ్ఞాపకం చేసుకున్నాడు. బైబిలులోని సమూయేలు తల్లిదండ్రులవలె, శామ్యూల్ తల్లిదండ్రులకు కూడా మొదట్లో సంతానం కలుగలేదు. అతని తల్లి మరియు తండ్రి వివాహము చేసుకొనకముందే, తండ్రి వృషణ క్యాన్సర్ బారినపడి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. వైద్యుడు, తండ్రి యొక్క ఒక వృషణాన్ని (టెస్టికల్) తొలగించి ఆయన ప్రాణాలను కాపాడగలిగెను. తరువాత అతనికి పిల్లలు పుట్టరు అని డాక్టరు చెప్పాడు. కానీ దేవుని ప్రణాళికలు ఆ కుటుంబం పట్ల వేరుగా ఉన్నాయి.

శామ్యూల్ తల్లిదండ్రులు వివాహం చేసుకున్న తరువాత సంతానం కోసం వారు ప్రార్థించారు. మరియు వారికి కుమారుడు జన్మించినపుడు, ఆ శిశువుకు ‘శామ్యూల్’ అనే

పేరు పెట్టుకున్నారు. శామ్యూల్ అనగా దేవుని నుండి అడుగబడినవాడు అని అర్ధం. శామ్యూల్‌ని దేవుని సేవ కొరకు తల్లిదండ్రులు అంకితం చేశారు.

అద్భుతరీతిగా తాను జన్మించిన రీతిని మరియు తన బాప్తిస్మం రోజున ఎంపిక చేసుకున్న బైబిలు వచనములను శామ్యూల్ జ్ఞాపకం చేసుకుని "ప్రభువా నేను మీ పిలుపును అంగీకరిస్తున్నాను. ఇప్పుడు నా తల్లిదండ్రులతో మాట్లాడటానికి నాకు సహాయం చెయ్యండి" అని ప్రార్థించాడు.

శామ్యూల థియాలజీ చదవాలనే నిర్ణయాన్ని తల్లితో చెప్పినప్పుడు అతని నిర్ణయాన్ని అంగీకరించింది. "ఇంజనీరింగ్ నీకు సరియైనది కాదని నాకు తెలుసు" అని ఆమె అన్నారు.

కానీ, తండ్రి మాత్రం శామ్యూల్ నిర్ణయాన్ని అంగీకరించడానికి కొంత సంఘర్షనకు గురి అయ్యాడు. ఆయన తన కుమారుడు ఒక ఇంజనీర్ కావాలని ప్రణాళిక సిద్ధం చేశాడు. శామ్యూల్‌ని ఇంజనీర్ చేయడానికి సిద్ధపర్చుటకు చాలా డబ్బు ఖర్చు పెట్టబడింది. శామ్యూల్ చెల్లెలు ఇప్పటికే చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో చదువుచున్నది. ఇప్పుడు శామ్యూల్ కూడా అక్కడికే థియాలజీ చదవడానికి వెళితే, శామ్యూల్ లేకుండా వారి ఇల్లు వెలితిగా ఉ టుంది. కానీ, చివరకు శామ్యూల్ థియాలజీ చదవడానికి దేవుడు పిలుస్తున్నాడని తండ్రి అంగీకరించాడు.

శామ్యూల్ తాను చదువుచున్న యూనివర్సిటీలో ఎటువంటి అప్పు లేకుండా విడిచి పెట్టాడు. మరియు తరగతులు ప్రారంభించడానికి ఒక వారం ముందు అతడు చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో, థియాలజీ చదవడానికి చేరాడు. అతనిని థియాలజీ చదువమని ప్రోత్సహించిన బంధువు చాలా సంతోషించాడు.

ఇప్పుడు శామ్యూల్‌కు 21 సంవత్సరాలు. అతడు చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో పాస్టర్ కావడానికి థియాలజీ చదువుచున్నాడు. "నాకు ఇచ్చిన పిలుపును బట్టి నేను దేవునికి చాలా కృతజ్ఞుడిని. నన్ను ఆయన ఎక్కడకు పిలిచిననూ, ఆయనను అనుసరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని శామ్యూల్ అంటున్నాడు.

ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానుకలను క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు. ఈ కానుకలలో కొంత భాగం చిలీలోని 'చిల్లాన్' నందలి చిలీ ఎడ్వెంటిస్ట్ యూనివర్సిటీలో డార్మిటరీలు మరియు మిషనరీ శిక్షణా కేంద్రం నిర్మించుటకు వినియోగించబడును. ధారాళముగా కానుకలు సమర్పించుటకు ప్రణాళిక కలిగియున్నందులకు మీకు కృతజ్ఞతలు.

–ఆండ్రూ మెక్ ఛెస్‌నీ